జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 18 జూలై 2025 పేజీలు : 10



## మా భూమిని లాకుంటున్నారు

# న్యాయం చేయండి



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

# పారదర్శకత పాటించాలి

దామరచర్ల

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా స్థాయి మొదలుకుని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది పారదర్శకత పాటించాలని, ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీఓ, తాసీల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిల్లో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తాసీల్దార్ జావహర్‌లాల్ పాల్గొన్నారు.



## మాలలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా బహుమానం



మాలలకు రోస్టర్ పాయింట్ సంఖ్య ను ఏడు కు మార్చాలని మాలలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా ఇచ్చే బహుమానం అని మాల సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో సుమారు 36 లక్షలు ఉన్న మాలల సామాజిక వర్గానికి రోస్టర్ పాయింట్ 22 కేటాయించడం విద్యా,ఉద్యోగ రంగాల్లో ..

5



# సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నిషన్ యాప్ అమలు

సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత అధికారులను ఉద్యోగం నుండి తొలగిస్తాం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

5

## చంద్రకళ ఫెర్టిలైజర్స్, ఆకస్మిక తనిఖీ



గురువారం కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డు లో కల చంద్రకళ ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ ఉన్న యూరియా డిఏపి ఇతర స్టాకును పరిశీలించారు. యూరియా డిఏపీలను రైతులకు ఎంతకు అమ్ముతున్నారో తెలుపవలసిందిగా ..

7

# మా భూమిని లాకుంటున్నారు న్యాయం చేయండంటూ

## సబ్ కలెక్టరేట్ ఎదుట పురుగుల మందు డబ్బాలతో దళిత కుటుంబాలు ఆందోళన

**మిర్యాలగూడ, జులై 17,(ప్రజాజ్యోతి):** ఓ బ్యాంకు ఉద్యోగి అధికారుల అండ తో తమ భూమిని ఆక్రమిస్తున్నా డంటూ అడవిదేవులపల్లి మండలం మొలకచర్ల గ్రామానికి చెందిన దళితులు దైద శ్రీనివాస్, దైద రమణ మరికొందరు కుటుంబ సభ్యులతో కలిసి మిర్యాలగూడపట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పురుగుమందుల డబ్బాలు, పెట్రోల్ బాటిల్ తో న్యాయంచేయాలంటూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 158/153లోని ప్రభుత్వ భూమిలో ఏళ్ల తరబడి తాము కబ్జాలోఉన్నామని, అట్టి భూమిపై గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి సి ఎం గా ఉన్న సమయం లో తమకు పట్టాలు కూడా వచ్చాయన్నారు. కాగా తమ పక్కన ఉన్న భూమిని కొనుగోలు చేసిన బ్యాంకు ఉద్యోగి రామకోటి తమ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూ రాత్రి వేళల్లో యంత్రాల సాయంతో పొలం సరిహద్దులు చెరిపేస్తూ కబ్జా చేస్తున్నాడు అంటూ ఆవేదన




వ్యక్తం చేశారు. అడవిదేవులపల్లి తహసిల్దార్ కబ్జాదారునికి అనుకూలంగావ్యవహరిస్తున్నాడని, తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే సర్వే చేసి రామకోటికి అనుకూలంగా రిపోర్ట్ ఇస్తున్నాడనిఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సబ్ కలెక్టర్ పూర్తి విచారణ చేసి తమకు న్యాయం చేయాల ని డిమాండ్ చేస్తూ కార్యాలయం గేటు ముందు బైఠాయించడంతో సమాచారం అందుకున్న పోలీసులు, మిర్యాలగూడ తహసీల్దార్ సురేష్ కుమార్, డిటి రజనీకాంత్ లు ఆందోళనకారులతో మాట్లాడి, న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# ప్రతిభకు గుర్తింపు తీసుకునిరావాలి

## జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

**కోదాడ టౌన్, జూలై 17 (ప్రజా జ్యోతి ):**విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు గుర్తిపు తీసుకోని రావాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ అన్నారు. గురువారం కోదాడలో మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరము ఏం పి సి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సామర్థ్యాలను పరిశీలించి వారి యొక్క సమస్యలను అడిగి తెల్సుకొని కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎలా చదువుతున్నారు కళాశాలలో భోజనం సరిగా ఉంటుందా పాఠాలు అర్థమవుతున్నాయా, ఏమైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని . వారిలో విద్య పట్ల ప్రేరణ, ఆసక్తి కలిగేలా ఉద్బోధించారు. పాఠశాల హాస్టల్ నిర్వహణను పరిశీలించారు. స్టోర్ రూమ్ నందు బియ్యం, కూరగాయలను పరిశీలించి మెను ప్రకారం వండిన



అన్నం,కూరలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి విద్యార్థులతో గ్రూప్ ఫోటో దిగారు.


# దాతలకు, కమిటీ సభ్యులకు ఘన సన్మానం

**కోదాడ రూరల్, జూలై 17 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో శ్రీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు కు సహకరించిన దాతలను, కమిటీ సభ్యులను దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో రత్నశ్రీ ,లక్ష్మి, నర్సమ్మ (పాపమ్మ ),వంశీకృష్ణ అనూష,బండ్ల రమేష్ గాంధీ జ్యోతి,సాయి, కాశీ విశ్వనాథం, కృష్ణవేణి ,మారుతి, కిరణ్, వరుణ్ ,అంజమ్మ భక్తులు పూజలో అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం



దాతలకు ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ,ప్రసాద్ రెడ్డి, సుధాకర్, గంట సత్యనారాయణ,కొత్త బ్రహ్మయ్య, నర్రా వెంకటేశ్వరరావు, కొనుగుంట్ల రవి, నవీన్, బండ్ల రమేష్ గాంధీ, కమిటీ సభ్యులు ముంద్ర నరసింహారావు, ముంద్ర రంగారావు, నల్లపాటి ఆదినారాయణ, ముంద్ర రామారావు, ఈదులపురం శ్రీనివాసరావు, కొల్లూరి శేషు, సర్వేశ్వరరావు, నారాయణ, శివరామకృష్ణ, అర్చకులు సాయి శర్మ లను శాలువాలతో సన్మానించి ఆయన మాట్లాడారు. దేవాలయానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. దాతల సహకారం మరువలేనిది అన్నారు. దాతలు సహకరించడం వల్లనే ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాలు గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు బస్సులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వారి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమం



**కోదాడ రూరల్ జూలై 17 ప్రజా జ్యోతి** ముఖ్య అతిధిగా పాల్గొన్న కోదాడ మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్... మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ మండల నాయకులు జిల్లా జయరాజు -ఝాన్సీ రాణి దంపతుల కుమార్తె అశ్రీత, కుమారుడు శ్రీ రామ్ రిక్షిత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించిన కోదాడ మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి, మండల నాయకులు దొంతగాని అప్పారావు, జిల్లా బోసుబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో టెండర్లను,పిలిచి కనీస వేతనం 26000 ఇవ్వాలి..




**భువనగిరి, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి)** భువనగిరి జిల్లా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు పేషెంట్ కేర్ కార్మికులకు కనీస వేతనం రూ.26000/- ఇవ్వాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున భువనగిరి జిల్లా హాస్పిటల్ లో జరిగిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనరల్ బాడీ సమావేశానికి పల్లా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భువనగిరి జిల్లా హాస్పిటల్ లో ప్రస్తుతం ఉన్న శానిటేషన్ టెండర్ కాలపరిమితి ఆగస్టు నెలతో ముగిస్తుండడంతో వెంటనే కొత్త టెండర్లను పిలిచి కనీస వేతనం ప్రతి కార్మికునికి 26,000 వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగకపోవడం చాలి చాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలకొకసారి మార్చాల్సిన కనీస వేతన చట్టాలు 10 సంవత్సరాలు పైగా తెలంగాణ రాష్ట్రంలో మార్చకపోవడం వల్ల కార్మికులు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని అన్నారు. తక్షణమే కనీస వేతన చట్టాలు సవరించి హాస్పిటల్ కార్మికులకు జిల్లాకు మెడికల్ కళాశాల వచ్చినప్పటికీ కార్మికుల సంఖ్య పెంచనందున కార్మికులపై అధిక భారం పడుతుందని ఆరోపించారు. వెంటనే షిఫ్ట్ ల విధానాన్ని అమలు చేసి పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, పండుగ జాతీయ సెలవులు అమలు చేయాలని దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ మెడికల్ కాంటాక్ట్ కార్మికులు గుండు వాణి మేడబోయిన లక్ష్మమ్మ, జెర్రిపోతుల కమలమ్మ,నీలం నరసింహా బట్టుపల్లి లావణ్య,బట్టు కృష్ణవేణి, భారతమ్మ, నాగరాణి,శారద, విజయలక్ష్మి, పద్మ, డిమాండ్ చేశారు.

# దశబ్దాల కల నెరవేర్చిన భువనగిరి ఎంపి చామల

**కేంద్ర రైల్వే మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన: ఎంపీ చామల**



**భువనగిరి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ మంత్రులు,ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు భువనగిరి పార్లమెంట్ సభ్యులు,చామల కిరణ్ కుమార్ రెడ్డి,కేంద్ర రైల్వే శాఖ మంత్రివర్యులు అశ్విని వైష్ణవ్ ని కలిసి కొత్త రైల్వే లైన్లు మరియు ఇతర అభివృద్ధి గురించి చర్చించారు. రైల్వేల పూర్తి నిధులతో ఘట్కేసర్ నుండి యాదగిరిగుట్ట వరకు ఎం, ఎం, టి, ఎస్ విస్తరణ పనులను ప్రారంభించడానికి 100 కోట్ల తక్షణ ఆమోదంతో 412, కోట్ల రూపాయలు ఆమోదించినందుకు, కేంద్ర రైల్వే మంత్రికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, ఆరోగ్య విద్యపై అవగాహన

**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**



నాంపల్లి,జులై,17(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల మరియు కస్తూరిబా గాంధీ పాఠశాలలో గురువారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 258 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యల కోసం పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ,పరిశుభ్రత, చర్మ వ్యాధులు సీజనల్ వ్యాధులు, ఆరోగ్య విద్యను విద్యార్థులకు స్థానిక పిహెచ్చి వైద్యాధికారులు అందించారు. అలాగే హాస్టల్ మరియు వంటగదిని తనిఖీ చేసి, సరైన నీటి పారుదల వ్యవస్థను నిర్వహించాలని ఆదేశించారు. మరియు పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా మరియు పొడిగా ఉంచాలని కోరారు. పిల్లలకు సాధారణ ఆరోగ్య సమస్యల కోసం రక్త పరీక్షలు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు.అదేవిధంగా మండలంలోని దామెర గ్రామంలో ప్రజలకు ఉచిత టీబీ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి భవాని సాగర్, డాక్టర్ వడ్డెంపూడి తరుణ్, ఎమ్మెల్ హెచ్పీలు, సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు సిబ్బంది, శిబిరానికి హాజరయ్యారు.

# బి ఎల్ ఆర్ సైనికులం... చెత్త పై చేస్తాం సమరం

**చెత్త కుప్పలు శుభ్రం చేయిస్తున్న వార్డు ఇంచార్జ్ గోదాల**



మిర్యాలగూడ, జులై 17,(ప్రజాజ్యోత): మిర్యాలగూడ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న ఎమ్మెల్యేబిఎల్ఆర్ స్ఫూర్తితో గురువారం పట్టణం లోని 25 వార్డుల్లో చెత్త కుప్పల ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేపిస్తున్నాడు వార్డు ఇన్చార్జి గోదాల జానకిరామ్ రెడ్డి. ప్రయివేటుడోజర్ తో కృష్ణ కాలనీ,సంతోష్ నగర్ శివాజీనగర్ లో పలుచోట్ల పరిసరాలను శు భ్రం చేయిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, వార్డు ప్రజలు సీజనల్ వ్యాధుల కారణంతో అనారోగ్య బారిన పడకుండా,దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ల సహకారంతోమిర్యాలగూడ పట్టణం లోని 48 వార్డులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రాబోయే వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని మిర్యాలగూడ పట్టణ ప్రజలు దోమల బారిన పడిఅనారోగ్యాలకు గురి కాకుండా ఆరోగ్యంగాఉండాలని సదుద్దేశంతో వారు చేస్తున్న కృషికిధన్యవాదాలుతెలియజేశారు. చెత్తను రోడ్లపై వేసిన, చెత్తను కాల్చినా, బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేసిన వారి పై ఫైన్ లు విధించి చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని, ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేస్తూ వార్డ్ అభివృద్ధికి సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ కి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్, ఉపేందర్, రమేష్ నాయక్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# నేడు సాగర్ ను సందర్శించనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**నాగార్జునసాగర్ జూలై 17(ప్రజా జ్యోతి)** నేడు నాగార్జునసాగర్ ను శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సందర్శించనున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది రెండోసారి ఉప ముఖ్యమంత్రి నాగార్జునసాగర్ వస్తున్న నేపథ్యంలో ఆయనను ఉండన్నారు, ఈ సందర్భంగా ఉదయం 8:30 నిమిషాలకు హైదరాబాద్ ప్రజాభవన్ నుంచి బయలుదేరి, 11:30 నిమిషాలకు నాగార్జున సాగర్ కు చేరుకోనున్నారు,అనంతరం ప్రధాన జల విద్యుత్ కేంద్రం అధికారులతో సమావేశం అయినా అనంతరం విద్యుత్ కేంద్రాన్ని పరిశీలించి పరిశీలించి,అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు,ఈ కార్యక్రమంలో జల విద్యుత్ కేంద్ర అధికారులు,ప్రాజెక్ట్ అధికారులు పాల్గొననున్నారు,ఈ కార్యక్రమంలో ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో జలవిద్యుత్ అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు,అనంతరం విజయ్ విహార్ కు చేరుకొని సమావేశం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు శాసనసభ్యులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు.

## సాగర్ ఎస్ సి హాస్టల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు




**నాగార్జునసాగర్ జూలై 17(ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహ విద్యార్థులకు గురువారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు.నాగార్జునసాగర్ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు.అనంతరం మలేరియా, డెంగ్యూ జ్వరాలపై,అవి రావడానికి కారణమైన దోమల నిర్మూలన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.శుభ్రత పరిశుభ్రత లో భాగంగా చేతులు శుభ్రపరచుకునే విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు.వసతీ గృహం పరిసర ప్రాంతాలు నివాస గదులను దోమలు పెరగకుండా పరిశుభ్రత పాటిస్తూ నివారణ చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో యు ఎఫ్ డబ్ల్యు సి వైద్య సిబ్బంది లింగయ్య,తిరుమల చారి,గంగా బాయి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అన్నదాన సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే సతీమణి ప్రజా గాయని వేముల పుష్ప**




**నకిరేకల్ జూలై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక షిరిడి సాయి దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు కాసం లింగయ్య సహకారంతో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి ప్రముఖ ప్రజా గాయని వేముల పుష్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని అభినందించారు క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్, క్లబ్ పాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ వై మోహన్ రెడ్డి, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, వృద్ధాశ్రమం లయన్స్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రామ్మోహన్రావు, ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి నవ్య, క్లబ్ అధ్యక్షురాలు రమాదేవి, మాజీ అధ్యక్షుడు ప్రకాష్ రావు, కార్యదర్శి సూర్య చంద్రరావు, కోశాధికారి అండెం వెంకన్న, తక్కెళ్లపల్లి ప్రభాకర్ రావు, కాసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 200 మందికి అన్నదానం చేశారు.

# వ్యక్తిత్వ వికాసంతో ఉన్నప్పుడే మానసిక ప్రేరణ పొందగలం





**గరిడేపల్లి,జూలై 17(ప్రజా జ్యోతి):** వ్యక్తిత్వ వికాసంతో ఉన్నప్పుడే మానసిక ప్రేరణ పొందగలమని స్టూడెంట్ మోటివేషన్ స్పీకర్, కౌన్సిలర్ చారుగండ్ల రాజశేఖర్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో వ్యక్తిత్వ వికాసం మానసిక ప్రేరణ తరగతులను మండల విద్యాధికారి పానుగోతు ఛత్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పొగడ్తలకు పొంగిపోకుండా, నిందలకు కృంగిపోకుండా పిల్లలు ఎదుగుదలకు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాల న్నారు. ఒడిదుడుకులకు లోనవ్వకుండా ధనాత్మకమైన ఆలోచనలతో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు.విద్యార్థినిలు తమ వ్యక్తిత్వ లక్షణాలను, ప్రవర్తనను మెరుగుపరచడం పెంచుకోవడం నేర్పించారు. చిన్న వయస్సులోనే వ్యక్తిత్వ వికాసం ప్రారంభించడం ముఖ్యమని ఇది ఆత్మవిశ్వాసం, స్థితిస్థాపకత మరియు భావోద్వేగ మేధస్సు వంటి ముఖ్యమైన లక్షణాలను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా, జె.ప్రసన్న కుమారి, డి.నాగరాజు,కేజీబీవీ ఎస్ఓ వై. శైలజ, ఎల్.కల్పన, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు,సిఆర్పి ఆర్.రామకృష్ణ, హాస్టల్ కేర్ టేకర్ పార్వతి, విద్యార్థినులు తదితరుల పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం చాలా గొప్పది

ఎంఎల్ఏ బిఎల్ఆర్



**మిర్యాలగూడ,జూలై17, (ప్రజాజ్యోతి):-** ప్రపంచ రాజ్యాంగాలలో అత్యంత గొప్ప రాజ్యాంగం భారత రాజ్యాంగమనిమిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గురువారం స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం తెలుగు పుస్తక ప్రతిని అందజేసిన సందర్భంగా మాట్లాడతూ ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తుయన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలు ఇప్పటికీ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా వున్నాయన్నారు. రాజ్యాంగంలోపొందుపరిచిన అంశాలను ప్రతిఒక్కరూ చదవి అవగాహన చేసుకో వాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సిద్దు నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, శంకర్ రెడ్డి, దాస్యనాయక్, బాలోజి నాయక్ పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విధంగా పనిచేయాలి

ఇద్దరు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాల

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జూలై 17 (ప్రజా జ్యోతి)** జిల్లాలో చింతపల్లి,దేవరకొండ పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న రాజారాం నాయక్,రవి నాయక్ లకు కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబులు _గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడుతూ.. పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషనుకు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ.. సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తూ తమకు అప్పగించిన విధులను క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు.అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

వ్యక్తిత్వ వికాస నిపుణురాలు ఉదయశ్రీ

కేజీబీవీ బాలికలకు మోటివేషన్ తరగతులు



**చింతలపాలెం, జూలై 17 (ప్రజా జ్యోతి) :** జీవితంలో ఆత్మవిశ్వాసమే విజయానికి మూలమని వ్యక్తిత్వ వికాస నిపుణురాలు ఉదయశ్రీ తెలిపారు. మేళ్లచెరువు లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) చింతలపాలెం లో గురువారం మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాజిటివ్ థింకింగ్ తో ఒత్తిడిని అధిగమించవచ్చని, సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలనీ, ఓటమి వచ్చినప్పుడు కారణాలు విశ్లేషించి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. లక్ష్య సాధనలో ఈ ఆచరణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాలను పెంచుకోవడానికి కృషి చేయాలని, అప్పుడే నిజమైన ఎదుగుదల సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం జి. పవన్ కుమార్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం ఎంఈఓ శ్రీనివాస్, కేజీబీవీ ఎస్ఓ ప్రసన్న , ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ల కబడ్డీ పోటీలలో ఉత్తమ ప్రతిభ గరిడేపల్లి యూనియన్ అధ్యక్షుడు



**గరిడేపల్లి,జూలై 17(ప్రజా జ్యోతి):** 186వ వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ ఫోటో,వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రీడా పోటీలు మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు కాలనీ లోని క్లియో స్పోర్ట్స్ స్టేడియంలో జరిగాయి.ఇందులో భాగంగా ఆయా క్రీడలలో పాల్గొన్న గరిడేపల్లి మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు వీరబాబు ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు ఉత్తమ ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యాడు.

## గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక



**చింతలపాలెం జూలై 17 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల నూతన కమిటీ ను గురువారం ఎన్నుకున్నారు. పాత అధ్యక్షులు షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో కడెం ప్రకాష్ ను అధ్యక్షుడిగా, తులసి మొగ్గ శ్రీనివాస్‌ను ఉపాధ్యక్షుడిగా, ముకుందంను కార్యదర్శిగా, చింత్రియాల పిచ్చయ్యను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ సలహాదారులుగా షేక్ దస్తగిరి, గోపిరెడ్డి, యర్రబాటి గోపీలు ఎంపికయ్యారు. కొత్త కమిటీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని నూతన అధ్యక్షుడు ప్రకాష్ తెలిపారు.

# సంక్షేమ వసతి గృహాలలో ఫేస్ రికగ్నిషన్ యాప్ అమలు

సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత అధికారులను ఉద్యోగం నుండి తొలగిస్తాం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జులై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఇక పై జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో ఫేస్ రికగ్నిషన్ యాప్ ను అమలు చేస్తామని, వార్డెన్లు ఫేస్ రికగ్నిన్షన్ యాప్ లో రానట్లయితే అలాంటి వారి జీతాన్ని నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. ఫుడ్ పాయిజన్ కేసులు నమోదైతే సంబంధిత ఉద్యోగులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. గురువారం ఆమె ఉదయాదిత్య భవన్ లో అన్ని సంక్షేమ శాఖల అధికారులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యం పాలు కాకుండా వార్డెన్లు వారిని సొంత పిల్లలుగా చూడాలని, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో పేద పిల్లలే ఉంటారని, ధనవంతుల పిల్లలైన పేద పిల్లలైనా ఒకటే అనే భావనతో సంక్షేమ వసతి గృహాల అధికారుల పనిచేయాలని, వార్డెన్లు తప్పనిసరిగా జాబ్ చార్ట్ పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఉదయం నుండి రాత్రి వరకు హాస్టల్ లో ఉండాలని, కార్య స్థానాలలో నివసించాలని, తప్పనిసరిగా మెనూ పాటించాలని, సంబంధిత రీజినల్ కో–ఆర్డినేటర్లు జిల్లాలో విస్తృతంగా పర్యటించి హాస్టళ్లు, కేజీబీవీ లలో స్టాక్ రిజిస్టర్లు నిర్వహించాలని, ఇకపై హాస్టల్లల్లో ఫేస్ రికగ్నిషన్ పద్ధతిని అమలు చేయడం జరుగుతుందని, ఎవరైనా ఫేస్ రికగ్నిషన్ యాప్ లో అందుబాటులో లేకుంటే తప్పనిసరిగా వారి జీవితాన్ని నిలిపివేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలోని అన్ని హాస్టళ్లను సందర్శించి పారిశుధ్యలోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని హాస్టల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ,ప్రతి కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూలు, హాస్టళ్లల్లో ఏఎన్ఎంలు తప్పనిసరిగా జాబ్ చార్ట్ నిర్వహించాలని, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ సమస్య రాకుండా సోక్ పిట్లు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కేసులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితులలో పర్యవేక్షణ లోపం ఉండ రాదని, ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్హాజరు కావద్దని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అయితే సంబంధిత హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపల్ లు, సంబంధిత రీజినల్ కో–ఆర్డినేటర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, శ్రీదేవి, రమణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆయా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీఈవో బిక్షపతి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివ శంకర్ రెడ్డి, తదితరులు మాట్లాడారు.

# మాలలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా బహుమానం

మాలలకు రోస్టర్ పాయింట్ సంఖ్య ను ఏడు కు మార్చాలి

మాల సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 17(ప్రజాజ్యోతి):**మాలలకు రోస్టర్ పాయింట్ సంఖ్య ను ఏడు కు మార్చాలని మాలలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా ఇచ్చే బహుమానం అని మాల సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో సుమారు 36 లక్షలు ఉన్న మాలల సామాజిక వర్గానికి రోస్టర్ పాయింట్ 22 కేటాయించడం విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ లు దక్కకుండా చేయడం అన్యాయమని దీనిని పూర్తిగా మాల సంఘాల జేఏసీ వ్యతిరేకిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మాలలు కీలక పాత్ర పోషించారు.మాలలకు రోస్టర్ పాయింట్లను తగ్గించకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.రోస్టర్ పాయింట్ల సాధన కోసం మాల సంఘాల జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాలల జెఏసి ఛీఫ్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రవి,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బేర బాలకిషన్,రాష్ట్ర మాల జెఏసి మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ,రాష్ట్ర కమిటీ సభ్యులు చేపూరి నరసింహ,జిల్లా చైర్మన్ వీర్జాల వేణు, ముదుసు జాకబ్ ప్రతాప్,ఓయూ జేఏసీ అధ్యక్షులు నామా సైదులు, జిల్లా కార్యదర్శి కట్టా మురళి, రాహుల్, బోయిల అఖిల్, పిట్టల భాగ్యమ్మ, నామ నాగయ్య, నామ వేణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్ శంకుస్థాపన

ఉత్తమ్ తోనే అభివృద్ధి సాధ్యమన్న నాయకులు



**చింతలపాలెం జూలై 17 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండలంలోని వజినేపల్లి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూలన ఉన్న వజినేపల్లి గ్రామానికి 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.20 లక్షల మంజూరుకు సహకరించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ హెల్త్ సబ్ సెంటర్ గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సబ్ సెంటర్ కోసం స్థలాన్ని దానం చేసిన సాముల గురువారెడ్డి దంపతులను నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీ వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పరిమి రాంబ్రహ్మం, రాంరెడ్డి, చిన్నపరెడ్డి, వెంకట నాగిరెడ్డి, లాజర్, అంజిరెడ్డి, పుల్లారెడ్డి, బక్కయ్య, ఏఎన్ఎం లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

డా,వి.నరేష్



**గరిడేపల్లి,జూలై 17,(ప్రజా జ్యోతి):** రేబిస్ వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వి.నరేష్ అన్నారు. గురువారం సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండలం రేగులగడ్డ తండా గ్రామంలో రేబిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కలు,పిల్లులు,గబ్బిలాలు వంటి జంతువుల ద్వారా ఈ వ్యాధి సోకుతుంది.ఇది మెదడు మరియు వెన్నుపామును ప్రభావితం చేసే ప్రాణాంతక వ్యాధి అని, వ్యాధి సోకిన జంతువు కరవడం లేదా గీరడం ద్వారా ఈ వ్యాధి మనుషులకు సోకుతుందన్నారు.వ్యాధి సోకిన తర్వాత చికిత్స లేనప్పటికీ,టీకా ద్వారా నివారించవచ్చు కాబట్టి,కుక్క కాటు లేదా ఇతర జంతువుల ద్వారా గాయాలైనప్పుడు, గాయం పై ఎటువంటి పసుపు పౌడర్ వేయకూడదని,కట్లు కట్టకూడదని వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలన్నారు.వ్యాక్సిన్ తీసుకోకపోతే వ్యాధి ముదిరి చనిపోవడం జరుగుతుందన్నా రు.కుక్క కాటుకు గురి కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కుక్క కరచిన పశువుల పాలను బాగా మరిగించి తాగినట్లయితే ఎటువంటి ప్రమాదం ఉండదన్నారు.పెంపుడు జంతువుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి,వాటి లాలజలం కూడా శరీరంపై పడకుండా చూసుకోవాల న్నారు.ఇటీవల కాలంలో గ్రామంలో పిచ్చికుక్క నలుగురు మనుషులను, పశువులను కరవగా వారికి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్.అంజయ్య,ఎంఎల్ హెచ్ పి.అశోక్,వెటర్నరీ అసిస్టెంట్ ఉపేందర్,ఏఎన్ఎం అరుణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహల ఆకస్మిక తనికి

**మున్సిపల్ కమీషనర్ సి ఎచ్.హన్మంత రెడ్డి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 17(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశంల మేరకు సూర్యాపేట పట్టణంలోని జూనియర్ కళాశాల వెనుక గల షెడ్యూలు కులముల బాలికల వసతి గృహాలను మున్సిపల్ కమీషనర్ సిఎచ్. హన్మంత రెడ్డి ఆకస్మికంగాతనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థిని విద్యార్థులకు అందించుచున్న సేవలను వార్డెన్ లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కిచెన్, స్టోర్ రూమ్ స్టాక్ వివరాలను పరిశీలించడంతో పాటు వండిన ఆహార పదార్థములను పరిశీలించడంతో పాటువిద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ లు వాణి జ్యోత్న, మున్సిపల్ డీ. ఇ .సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

**ఇన్ ఫ్లో :695,22 క్యూసెక్కులు**

**నాగార్జునసాగర్ జులై 17 (ప్రజా జ్యోతి)** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువన ఉన్న శ్రీశైలం జలాశయం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుంది గురువారం సాయంత్రానికి 560,70 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు, ప్రస్తుతం, 234.0796 టీఎంసీలుగా ఉంది, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి ప్రవాహం సాగర్ కు 69522 కొనసాగుతుంది, నాగార్జునసాగర్ ఎస్ఎల్బీసీ ద్వారా 900 క్యూసుక్కుల నీరు విడుదలవుతుంది, ప్రస్తుతం, శ్రీశైలం జలాశయం నీటిమట్టం, 881,20 అడుగులుగా ఉంది, పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 215.8070, ప్రస్తుత నీటి స్థాయి సామర్థ్యం 194.7599, ప్రాజెక్టుకు ఎగువ నుంచి, 57, 845 క్యూసెక్కుల నీరు కొనసాగుతుంది.



# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

**నార్కట్ పల్లి, జూలై 17( ప్రజాజ్యోతి ):** మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా ఆయన స్వగృహంలో పలువురు నాయకులు అడ్వాన్సుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, పుల్లెంల ముత్తయ్య గౌడ్, బాణాల భాస్కర్ రెడ్డి, ప్రజ్ఞాపురం రామకృష్ణ, పాశం సత్తిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలి

**– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**




**మిర్యాలగూడ, జులై 17,(ప్రజాజ్యోతి):** ఈ నెల 21 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణం లోని ఎన్ఎస్పీ అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీ లో చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం యధావిధిగా ఆమోదించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరుతో అగ్రకులాలకు రాత్రికి రాత్రే 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని బీసీ రిజర్వేషన్ విషయంలో ఎందుకు నాన్చివేత ధోరణి అవలంబిస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాంత బీజేపీ యంపిలు కేంద్రంప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధింప చేసి, తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చే విదంగా భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బంటువెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,ఎర్రవెల్లి దుర్గయ్య,ఊరబండి శ్రీనివాస్ యాదవ్,నక్క నాగరాజు,దోనేటి శేఖర్,సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా బొడిగె సైదులు, ఎండి అక్బర్..

**ఆహ్వానితులుగా జిల్లా యాదయ్య ఎన్నిక**

**నల్గొండ, జులై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి):** దేవరకొండలో జరిగిన సిపిఐ 23వ జిల్లా మహాసభలో చిట్యాల మండలానికి చెందిన ముగ్గురికి జిల్లా కమిటీ లో చోటు లభించింది. మండలం లోని గుండ్రా పల్లి కి చెందిన గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే సైదులు, చిట్యాల పట్టణానికి చెందిన మండల కార్యదర్శి ఎండి అక్బర్ లు జిల్లా కౌన్సిల్ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గుండ్రా పల్లి కి చెందిన అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా యాదయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకోవడం జరిగినది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నేతృత్వంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

## నాంపల్లి మండల మహిళా సంఘం అధ్యక్షురాలిగా యాదమ్మ



**నాంపల్లి,జులై,17(ప్రజాజ్యోతి):** బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా అధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన బిరుదౌజు యాదమ్మ(ఉష) ఏకగ్రీవంగా నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘం సమస్యలపై కృషి చేస్తానని, తన పై నమ్మకం తో నన్ను నియమించిన సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందారం గణేష్ చారి, విక్రం, శ్యాం కురుమ, మణి మంజిరి సాగరి, సిద్దాంతం శ్యామల, నాగరాజు, రాజేందర్, సుజాత, సంధ్య, మంజుల,శేఖరాచారి. మరియు శారద,మరమ్మ, పుష్ప,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు

**ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం**



**చిట్యాల జులై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి ):** ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని వనిపాకల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విడుదలవారీగా అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రభుత్వం ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ ఎసి రెడ్డి దయాకర్ రెడ్డి, తాసిల్దార్ కృష్ణా నాయక్, ఎంపీడీవో జయలక్ష్మి, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు గురుకుల పాఠశాల తనిఖీ.... ప్రిన్సిపల్ సస్పెండ్

**చింతలపాలెం మేళ్లచెరువు జూలై 17 (ప్రజా జ్యోతి):** మేళ్లచెరువు ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో నీటి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు గురువారం ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి స్వయంగా పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పాఠశాల ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్న విషయం గుర్తించి, భవన యజమాని అహ్మదును పిలిపించి, తగిన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థుల నుండి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ వి. మురళిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తాత్కాలిక ప్రిన్సిపల్‌గా వైస్ ప్రిన్సిపల్ డి. మధుకర్‌ను నియమించారు. కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ అధికారులు పాఠశాల పరిశీలన చేసి, తాగునీటి పైపులైన్ల అంచనాలు వేయగా, సెక్రటరీ రెండు లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. అనంతరం విద్యార్థులకు



ఆట సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రీజియన్ సమన్వయకర్త బలరాం, వైస్ ప్రిన్సిపల్ మురళీధర్, విజిలెన్స్ ఆఫీసర్ నటరాజ్, అకౌంట్స్ శాఖ రవికుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ కాంతా రాజు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రకళ ఫెర్టిలైజర్స్, ఆకస్మిక తనిఖీ

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**కోదాడ టౌన్,జూలై 17 (ప్రజా జ్యోతి):** గురువారం కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు రోడ్డు లో కల చంద్రకళ ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడ ఉన్న యూరియా డిఏపి ఇతర స్టాకును పరిశీలించారు. యూరియా డిఏపీలను రైతులకు ఎంతకు అమ్ముతున్నారో తెలుపవలసిందిగా దుకాణ యజమాని పూర్ణచంద్రరావుని కలెక్టర్ అడగగా, యూరియాను 266 డిఏపి 1350 అమ్ముతున్నట్లు ఆయన కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. అలాగే రైతులకు అందిస్తున్న బిల్లుక్కును రసీదులను పరిశీలించారు. ఎక్కువగా ఇక్కడ అమ్ముతున్న విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని, సకాలంలో ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారి ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలించి రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఏవో రజిని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలి

మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**మిర్యాలగూడ, జూలై 17,(ప్రజాజ్యోతి):** ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యిందని సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు వెంటనే నీటిని విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయకట్టు పరిధిలో రైతులు సాగునీటి కోసంఎదురుచూస్తున్నారని ఇప్పటికే దుక్కిలు దున్ని ,నారుమల్లువేసుకొని,నాట్లు వేసుకునేందుకు సిద్ధమవుతున్నారన్నారు. బోర్లు బావుల కింద ఇప్పటికే నార్లు వేసుకున్నారన్నారు. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలోని చెరువులు, కుంటలు, కాలువలు ఎండిపోయి ఉన్నాయని నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపాలని దీని వలన భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ప్రస్తుతం ఎడమ కాలుకు నీటిని విడుదల చేసినట్ల యితే ఆయకట్టు పరిధిలో రైతులు నాట్లు వేసుకుంటా రని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేయా లని, నీటి షెడ్యూలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు నాణ్యమైనవిఅందుబాటులో ఉంచాలని సూచించారు. పంటలు సాగు చేసుకునేందుకు అవసరమైన రైతు భరోసా, రైతు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్నసమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, తిరుపతి రామ్మూర్తి, అప్పారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ నాగారం మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గా యాదగిరి గౌడ్




**నాగారం జూలై 17 ప్రజా జ్యోతి.** నాగారం మండల ఫెర్టిలైజర్స్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుని గా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చిత్తలూరు యాదగిరి గౌడ్,ప్రధాన కార్యదర్శిగా కప్పల శంకర్ ఉపాధ్యక్షుడిగా పోర్ల యాదగిరి యాదవ్ కోశాధికారిగా మంగదుర్ల మహేష్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేడి నర్సయ్య కు పలువురు నివాళులు



**నాగారం జూలై 17 ప్రజా జ్యోతి.** నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి మల్లేష్ తండ్రి అనారోగ్యం మృతిచెందారు. గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ,నాయకులు వారి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య,నాగారం మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ వద్దే పరశు రాములు కూర వెంకన్న,రాంరెడ్డి బండ గొర్ల ఎల్లయ్య, ఈదుల అరుణ్ , చిత్తలూరి యాదగిరి ఈరేటి అంజి, సుధాకర్ రెడ్డి చిరంజీవి ,రమేష్ వెంకన్న అంజయ్య మహేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలో పనిచేస్తున్న మహిళ అదృశ్యం



**చిట్యాల జూలై 17(ప్రజాజ్యోతి ప్రతినిధి ):** చిట్యాల మండలం ఏపూరు గ్రామ శివారులోని డిఈసి పరిశ్రమలో పనిచేస్తున్న మహిళ అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కైలాస్ బన్సల్ తన భార్య పిల్లలతో కలిసి ఏపూరిలోనే డిఇసి పరిశ్రమలో కూలి పనుల నిమిత్తం గత రెండు నెలల క్రితం వచ్చి పరిశ్రమంలోని నివాస ఉంటున్నారు వారితోపాటు అక్కడే పని చేస్తున్న అతని కుమార్తె నీలు బన్సల్ (18) ఈనెల 13వ తారీఖున అదృశ్యమైంది ఆచూకీ తెలియకపోవడంతో మహిళా తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.